• పల్లె ప్రకృతి వనం.. నిర్వహణ అధ్వానం

శేకుగూడలో నిర్మించిన పల్లె ప్రకృతి వనం

ప్రజలకు ఆహ్లాదం అందించే లక్ష్యంతో నార్నూర్, గాదిగూడ మండలాల్లోని 48 గ్రామ పంచాయతీల పరిధిలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాల నిర్వహణ అధ్వానంగా మారింది. కలుపు, పిచ్చిమొక్కలకు ఆవాస కేంద్రాలుగా మారాయి. అధికారులు వాటిని తొలగించే చర్యలు చేపట్టడం లేదు. నాటిన మొక్కలు ఎండిపోయాయి. ఇప్పటికైనా మండల శాఖ ఉన్నతాధికారులు, పంచాయతీ కార్యదర్శులు స్పందించి పల్లె ప్రకృతి వనాలను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. -నార్నూర్, జనవరి 28

ఖైరదాట్పలో నిర్మించిన పల్లె ప్రకృతి వనంలో పెరిగిన పిచ్చిమొక్కలు

సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్
- ఎస్టీయూ భవనం ప్రారంభం

బోథ్, జనవరి 28: ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. ఆదివారం బోథ్‌లో నిర్మించిన స్టేట్ టీచర్స్ యూనియన్ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందన్నారు. ఎంతో మంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులకు దక్కుతుందన్నారు. సంఘం కోసం తనవంతు తోడ్పాటు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, జడ్పీటీసీ సంధ్యారాణి, సర్పంచ్ సురేందర్‌యాదవ్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సదయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మూగ శ్రీనివాస్, జాదవ్ అశోక్‌కుమార్, బానోత్ మనోహర్, చిల్క విలాస్, నందయ్య, జట్టు గజేందర్, రవీంద్ర, దిలేశ్ చౌహాన్, జాదవ్ ఆనంద్, భూమన్న యాదవ్, లక్ష్మణ్, బోథ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేశ్‌యాదవ్, చౌహాన్ అవినాశ్ పాల్గొన్నారు.



బోథ్‌లో ఎస్టీయూ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

• ఘనంగా పెర్సపెన్ ఊరేగింపు

సిరికొండ మండలం కోసుపటేల్‌గూడలో కుమ్రం వంశీయులు ఆదివారం పెర్సపెన్ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. సాయంత్రం గంగాజలంతో స్నానం ఆచరించి రాత్రి పూజలు నిర్వహిస్తారు. కార్యక్రమంలో కటోడ పెందూర్ ఆనందరావ్, పెందూర్ జంగు, పెందూర్ బండు, గ్రామ పటేల్ కుమ్రం రావుజీ, కుమ్రం జంగుబాపు, కుమ్రం కోసెరావ్, కుమ్రం యాదవ్‌రావ్, గ్రామ పెద్దలు, పెందూర్ వంశీయులు పాల్గొన్నారు. -ఇచ్చోడ, జనవరి 28

పెర్సపెన్‌ను ఊరేగిస్తున్న భక్తులు

క్రీడాకారులకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

క్రీడలతోనే మానసికోల్లాసం

ఇచ్చోడ, జనవరి 28 : క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. మండలంలోని కేశవ్‌పట్నం గ్రామంలో యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. టాస్ వేసి బ్యాటింగ్ చేసి ప్రేక్షకులను వినోదపరిచారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుభాష్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

30న భీంపూర్ మండల సమావేశం

భీంపూర్, జనవరి 28 : భీంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 30వ తేదీన ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ కుడిమెత రత్నప్రభ, ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సకాలంలో హాజరుకావాలని కోరారు. అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలతో రావాలని సూచించారు.

3.21 లక్షల క్వింటాళ్ల పత్తి కొనుగోలు

బోథ్‌లోని స్వప్న జిన్నింగ్ మిల్లులో కొనుగోలు చేసిన పత్తి

బోథ్, జనవరి 28 : బోథ్ మార్కెట్ కమిటీ పరిధిలోని జిన్నింగ్ మిల్లుల్లో ఆదివారం వరకు 20,713 మంది రైతులకు చెందిన 3,21,841.45 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి దేవన్న తెలిపారు. ప్రైవేట్ వ్యాపారులు 3,646 మంది రైతులకు చెందిన 40,631.42 క్వింటాళ్ల పత్తి, సీసీఐ వారు 17,067 మంది రైతులకు చెందిన 2,81,210.03 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ పరిధిలోని బోథ్ స్వప్న, సాయిదత్తా, రాఘవేంద్ర, పొచ్చెరలోని సాయిబాబా, సొనాలలోని గురుసాహెబ్‌చందా, నేరడిగొండలో దర్శన్ ఇండస్ట్రీస్‌లో సీసీఐ, ప్రైవేట్ వ్యాపారులు పత్తిని కొనుగోలు చేసినట్లు తెలిపారు.

వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

ఉట్నూర్, జనవరి 28: వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ప్రజారోగ్య, వైద్య ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు రాథోడ్ బాబులాల్, జిల్లా అధ్యక్షుడు సంతోష్ కుమార్ కోరారు. ఆదివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నివాసంలో ఆయనను కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిమ్స్‌లో ఇతర జిల్లాల నుంచి వచ్చి సంవత్సరాలుగా సేవలందిస్తున్న వారిని తమ సొంత జిల్లాలకు పంపేందుకు సహకరించాలన్నారు. జీవో 317, 142ను రద్దు చేయాలని కోరారు. రెండో ఏఎన్ఎంలను, కాంట్రాక్ట్ ఎంపీహెచ్ఏ(ఎం) సిబ్బందిని రెగ్యులర్ చేయాలని విన్నవించారు. ఇక్కడ సభ్యులు సురేశ్, తదితరులు ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

నార్నూర్, జనవరి 28 : మండలంలోని దేవరిగూడ గ్రామ సమీపంలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఎస్ఐ రవికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగల్‌కొండ గోండుగూడ నుంచి దేవరిగూడ వెళ్లే మట్టిరోడ్డుపై కే గంగారాం(35) మృతి చెందాడు. గంగారాం ముక్కుకు, కుడి కన్నుకు గాయాలయ్యాయి. మద్యం తాగి నాగల్ ండ గోండుగూడ నుంచి దేవరిగూడ నడుచుకుంటూ వెళ్లే క్రమంలో కిందపడి గాయపడి చనిపోయి ఉండవచ్చని, కుటుంబ సభ్యులు మృతిపై అనుమానం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కొనసాగుతున్న జై జంగో జై లింగో దీక్షలు

పాదయాత్రగా వెళ్తున్న జై జంగో జైలింగో దీక్షాపరులు

జైనథ్, జనవరి 28: ఆదిలాబాద్ మండలం హత్తిగుట్ట రాజుగూడ గ్రామానికి చెందిన జై జంగో జై లింగో దీక్షాపరులు, భక్తులు, మహిళలు పాదయాత్రలో జైనథ్ మండలం పెండల్‌వాడ గ్రామంలో ఆత్మలింగ ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. దీక్షాపరులు ఆలయ సమీపంలోని ఏడు పాయల నదిలో స్నానం చేసి నైవేద్యాలు సమర్పించారు.

ఆదిలాబాద్ జిల్లాను ఆదుకోవాలి

మాట్లాడుతున్న కన్వీనర్ భరత్ చౌహాన్

ఉట్నూర్, జనవరి 28 : రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాను ఆదుకోవాలని సమస్యల పరిష్కార కమిటీ తాత్కాలిక కన్వీనర్ భరత్ చౌహాన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిందన్నారు. అందులో ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతం మరింత వెనుకబడిందన్నారు. ఈ ప్రాంతంలో ఉన్నత విద్యకు యూనివర్సిటీలు లేవని, రైతులకు సరిపడే విధంగా సాగు, తాగునీరు, రైల్వేలైన్ లేవన్నారు. ఆదిలాబాద్ నుంచి ఉట్నూర్ మీదుగా మంచిర్యాల, కాగజ్‌నగర్‌కు రైల్వేలైన్, ఉన్నత విద్యకు అగ్రికల్చర్, డెంటల్, మెడికల్, వెటర్నిటీ యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలని, తాగు, సాగునీటి కోసం ప్రాజెక్టులు నిర్మించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి దశలవారీగా ఉద్యమించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 2వ తేదీన కేస్లాపూర్‌కు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రాలు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బానోత్ రామారావ్, బానోత్ జగన్, ఆత్రం భుజంగ్ రావ్, రాథోడ్ గణేశ్, జాదవ్ చంద్రకాంత్, శేషారావ్, ఆత్రం జంగు, సుధాకర్, సుభాష్, విజయ్‌కుమార్, వసంత్‌రావ్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

ఇచ్చోడ(సిరికొండ), జనవరి 28 : సిరికొండ మండలం తుమ్మలపాడు గ్రామంలో శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన క్రికెట్ పోటీలను ఎంపీపీ పెందూర్ అమృత్‌రావ్ ప్రారంభించారు. గెలుపొందిన జట్టుకు రూ.15 వేలు, రన్నర్ జట్టుకు రూ.8 వేలు అందజేస్తామని నిర్వాహకులు జాదవ్ కృష్ణ తెలిపారు.

పోటీలు ప్రారంభిస్తున్న సిరికొండ ఎంపీపీ పెందూర్ అమృత్‌రావ్

కొనసాగుతున్న జై జంగో జై లింగో దీక్షలు

రామ మందిర నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న మాజీ సర్పంచ్ అడప తిరుపతి దంపతులు

జైనథ్, జనవరి 28 : లక్ష్మిపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామాలయ నిర్మాణానికి మాజీ సర్పంచ్ అడప తిరుపతి దంపతులు తమ వంతుగా రూ.51 వేలు విరాళంగా సర్పంచ్ దాసరి లక్ష్మీరాములుకు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాజెంగుల స్వామి, మండల మాజీ ఉపాధ్యక్షుడు అల్లూరి కల్చాప్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వందేభారతం మండల వాసికి అవకాశం

వందేభారతంలో పాల్గొన్న కళాకారుల బృందం

ఇచ్చోడ, జనవరి 28 : ఢిల్లీలో ఈ నెల 1 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించిన వందే భారతం గణతంత్ర వేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వివిధ సాంస్కృతిక కళాకారులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం తరపున మండలంలోని దుబార్‌పేట్ గ్రామానికి చెందిన ప్రముఖ ఆదివాసీ కళాకారుడు ఆదివాసీ సకల కళ సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందు ప్రదర్శన చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఎస్సీ జడ్‌సీసీ ఇన్‌చార్జి డైరెక్టర్ గోపాల కృష్ణకు వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు ప్రవీణ్, అక్షయ, ప్రవళిక, భీంబాయి, ప్రవంతి, నందిని, భవాని, మౌనిక, గంగోత్రి, పల్లవి, దివ్య, అను, సంతోషి, అనిత పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బోథ్, జనవరి 28 : కౌఠ(బీ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం ఒకే చోట కలిశారు. పొచ్చర క్రాస్ రోడ్డులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులను తీసుకున్నారు. చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. జీవితంలో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారి వివరాలను ఒకొరికొకరు పంచుకున్నారు.

కౌఠ(బీ)లోని ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899. NT-319424-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

గ్రామాల అభివృద్ధికి కృషి

ఉట్నూర్‌రూరల్: మాట్లాడుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఉట్నూర్ రూరల్, జనవరి 28 : గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం నర్సాపూర్(బీ) గ్రామ పంచాయతీ పరిధిలోని గొట్టి గోండ్ గూడలో బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక సదుపాయాలకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కళావతి, ఎస్సీ వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఖయ్యూం, నాయకులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఇంద్రవెల్లి, జనవరి 28: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ సహకారంతో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులు తమ కందులు విక్రయించి ఆర్థికంగా లబ్ధి పొందాలన్నారు. దళారుల చేతిలో రైతులు మోసపోకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్‌డోంగ్రే, ఏఎంసీ మాజీ చైర్మన్ సోమాసే వెంకట్‌రావ్, పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు కుమ్ర కేశవ్‌రావ్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అబ్దుల్ అమ్జద్, మండల కోఆప్షన్ సభ్యుడు జిలానిబేగ్, మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీణ్‌కుమార్, ఏఎంసీ కార్యదర్శి రాజేశ్వర్, మార్క్‌ఫెడ్ శాఖ అధికారి ఎస్‌కే నదీమ్, మాజీ సర్పంచ్ కోరెంగా సుంకట్ రావ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముకాడే ఉత్తమ్, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ఖానాపూర్ రూరల్, జనవరి 28: మండలంలోని రాజురా గ్రామంలో 2021-22లో చేపట్టిన ఉపాధి హామీ పనులను అధికారులు పరిశీలించారు. ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. కార్యదర్శి రవి, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా : పలువురికి గాయాలు

ఇంద్రవెల్లి, జనవరి 28 : ఆటో బోల్తాపడి పలువురికి తీవ్ర గాయాలైన ఘటన ఇంద్రవెల్లి మండలం ముత్తునూరు గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. ఆదివారం పిప్రి గ్రామానికి చెందిన ఎర్మ కిషన్, దేవుబాయి, సునీత, కిశోర్ ఆటోలో హీరాపూర్ గ్రామానికి వెళ్తున్నారు. ముత్నూర్ వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం 108 లో ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు.

ద్విచక్ర వాహనాలు ఢీ : ఇద్దరికి గాయలు

ఇచ్చోడ, జనవరి 28 : ఇచ్చోడ నుంచి బజార్‌హత్నూర్ వెళ్లే రోడ్డు మార్గంలో ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొని ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇచ్చోడ నుంచి బజార్‌హత్నూర్ వైపు వెళ్తున్న సింగారి చంద్రశేఖర్‌కు ఎదురుగా వస్తున్న మహారాష్ట్రలోని మురళీ చందర్‌గౌడ్‌కి చెందిన శ్యాం తన ద్విచక్ర వాహనంపై వేగంగా వచ్చి ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా 108లో క్షతగాత్రులను ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన విషయాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంపై ఎవరు ఫిర్యాదు చేయలేదని ఎస్ఐ నరేశ్ తెలిపారు.

పెన్‌గంగ జాతర ప్రారంభం

రథం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

జైనథ్, జనవరి 28 : జైనథ్ మండలం డొల్లార గ్రామ సమీపంలో పెన్‌గంగా నది తీరంలో రామానంద్, మాధవ్‌రావ్ మహారాజ్‌ల జాతర ఆదివారం ప్రారంభమైంది. రామానంద్, మాధవ్‌రావ్ మహారాజ్ సమాధుల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మహారాష్ట్రలోని పాటన్‌బోరి నుంచి శోభాయాత్రగా విచ్చేసిన రథం నది తీరంలో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జాతర ఐదు రోజుల పాటు కొనసాగుతుంది. జాతరకు రెండు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి గంగమ్మకు నైవేద్యాలు సమర్పిస్తారు.

హనుమాన్ చాలీసా పారాయణం

హనుమాన్ చాలీసా పుస్తకాలు అందజేస్తున్న సంచ్ అధ్యక్షుడు జక్కుల వెంకటేశ్

బోథ్, జనవరి 28 : మండల కేంద్రంలో మసిక్ సమీక్ష బైటక్‌లో సంచ్ అధ్యక్షుడు జక్కుల వెంకటేశ్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణం ప్రాముఖ్యత వివరిస్తూ, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంచాల్ అభియాన్ ప్రముఖ్ జే శివాజీ, అంచల్ ప్రశిక్షణ మహేశ్వరి, సంచ్ ప్రముఖ్ టీ నరేశ్, ఆచార్య మఠాజీ పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్ అందజేత

ఆదిలాబాద్ రూరల్, జనవరి 28: ఆదిలాబాద్‌లోని 34వ వార్డు శాంతినగర్‌లో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి వకుళాభరణం వేదవ్యాస్ ఆదివారం 40 కుటుంబాలకు ప్రధాన మంత్రి ఉజ్వల్ పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అజయ్, భూమన్న, ప్రవీణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

దుర్గం ట్రస్ట్ సేవలు అభినందనీయం

ఎదులాపురం, జనవరి 28 : సమాజ హితమే లక్ష్యంగా పేదలకు అండగా దుర్గం ట్రస్ట్ చైర్మన్ శేఖర్ చేస్తున్న సేవలు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు బత్తుల మీరాబాయి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో దుర్గం శేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు బాబారావు, ఆశాసోనాలే, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

బోథ్, జనవరి 28: క్రీడల్లో గెలుపోటములు సహజమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గజేందర్ అన్నారు. ఆదివారం ధన్నూర్ గ్రామంలో నల్ల రాజు స్మారకార్థం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. తమ మిత్రుని జ్ఞాపకార్థం టోర్నమెంట్ నిర్వహించిన మేనేజ్‌మెంట్ సభ్యులు 2008 ఎస్ఎస్సీ బ్యాచ్‌ను అభినందించారు. మెగా టోర్నమెంట్‌లో మొదటి బహుమతి కుచులాపుర్ జట్టు, రెండో బహుమతి సాధించిన ధన్నూర్ జట్టును అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఖాందేవ్ ఆలయంలో పూజలు

నార్నూర్,జనవరి 28 : మండల కేంద్రంలోని ఖాందేవ్ ఆలయంలో ఆదివాసీ మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు ఆత్రం సుగుణ ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆమెకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకుడు తొడసం నాగోరావ్, మెస్రం హన్మంత్‌రావ్, వెంకటేశ్వర్, రాయిసిడాం ఏత్మారావ్, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.